# నవజ్యోతి

తెలుగు దినపత్రిక

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 01 సంచిక : 178 | ఎడిటర్.: మన్నే లక్ష్మణ్ | వెల:5/- | పేజీలు: 8 | గురువారం 16-04-2026


## కూటమి ప్రభుత్వంపై జగన్ ఘాటు విమర్శలు



- మత్స్య కారుల సమస్యలపై ఆగ్రహం
- జువ్వలదిన్నె హార్బర్‌పై ప్రశ్నల వెల్లువ

8

## డీలిమిటేషన్‌పై సీఎం స్పందించాలి: వైఎస్ షర్మిల

- 2011 జనాభా ఆధారిత ప్రక్రియపై ఆందోళన
- ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతుందన్న విమర్శ



8





# హైదరాబాద్ పరిస్థితులపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

- దోమలు, దొంగలపై ఘాటు వ్యాఖ్యలు
- భూకబ్జాలు, అభివృద్ధిపై ఆరోపణలు
- ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌కు మద్దతు కోరింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

హైదరాబాద్‌లో ప్రస్తుత పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. నగరంలో ప్రస్తుతం సంతోషంగా ఉన్న వారు ఇద్దరే ఉన్నారని, ఒకరు దొంగలు, మరొ కరు దోమలని ఘాటుగా వ్యాఖ్యానిం చారు.నగరంలో ఎక్కడపడితే అక్కడ భూముల కబ్జాలు జరుగుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఒకవైపు మంత్రి పొంగులేటి శ్రీనివా స్ రెడ్డి, మరోవైపు ముఖ్యమంత్రి పాలనలో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. నగరంలో దోమల సమస్య కూడా అధికంగా ఉందని పేర్కొన్నారు. 'దోమలబాదు' లేదా 'దోమలగూడ' అనే పేర్లు పెట్టాలని చెప్పినట్లు తెలిపారు.

మిగతా 2 లో..

### పీర్జాదిగూడలో బీఆర్ఎస్‌లోకి కౌన్సిలర్ల చేరిక

- కేటీఆర్ సమక్షంలో రాజకీయ పరిణామం
- డీలిమిటేషన్‌పై కేంద్రంపై విమర్శలు

2

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- మంత్రి శ్రీధర్ బాబు 480 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాల పంపిణీ
- కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి
- అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ

**మంథని, ఏప్రిల్ 15 (నవ జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించడమే కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం మంథని నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వ సాయాన్ని అందజేస్తూ, నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు.

2



## పరిగి ఇండస్ట్రియల్ కారిడార్‌పై రైతుల ఆందోళన

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మద్దతు
- బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ధర్నా
- కవిత, విశారదన్‌పై పోలీసులతో వాగ్వాదం
- రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామన్న హెచ్చరిక

**వికారాబాద్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి)**

వికారాబాద్ జిల్లా పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను నిర్బంధంగా స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట నడి ఎండలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ హాజరై మద్దతు తెలిపారు. పోలీసులు ఆందోళనను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కవిత, విశారదన్‌లతో వాగ్వాదం చోటుచేసుకుంది.

మిగతా 2 లో..



## తెలంగాణపై నిప్పుల వాన

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. రానున్న మూడు రోజులు గడ్డుకాలమే

8



## మహిళా రిజర్వేషన్‌కు మద్దతు..

- పునర్విభజనపై ససేమిరా: కేసీఆర్ స్పష్టీకరణ
- ఎర్రవెల్లి నివాసంలో కేటీఆర్, హరీశ్ రావులతో కేసీఆర్ కీలక భేటీ
- దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదు

7



భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ మరియు నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తన వైఖరిని స్పష్టం చేశారు. బుధవారం ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



## బొగ్గు శాఖపై సమీక్ష సమావేశం

- కొత్త కార్యాలయంలో ఉన్నతాధికారులతో చర్చలు
- ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర సమీక్ష

2

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నేతాజీ నగర్‌లోని కొత్త కార్యాలయం జీపీఓ–3లో ఈ సమావేశం జరిగింది.

## తమిళనాడులో కాంగ్రెస్ ప్రచారానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వం

- శివకాశిలో కార్యకర్తలతో సమావేశం
- ఎన్నికల వ్యూహాలపై చర్చలు
- టీఎన్‌సీసీ నేతల సమక్షంలో ప్రచారం వేగవంతం

2



## గ్రామీణాభివృద్ధికి కొత్త దిశానిర్దేశం



- రాజేంద్రనగర్ టీజీ ఐఆర్డీలో మంత్రి సీతక్క సమీక్ష
- వినూత్న కార్యక్రమాలతో పల్లెల ప్రగతిని వేగవంతం చేయాలని ఆదేశం
- ఏజెన్సీ చట్టాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని మంత్రి సూచన

2



7

## బీహార్‌లో బీజేపీకి చారిత్రక విజయం

- సామ్రాట్ చౌదరి ముఖ్యమంత్రిగా ప్రమాణం
- నితీశ్ రాజీనామాతో రాజకీయ మలుపు
- అనుభవజ్ఞులతో కొత్త ప్రభుత్వం ప్రారంభం

బీహార్ రాజకీయాల్లో చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. బీజేపీ సీనియర్ నేత సామ్రాట్ చౌదరి రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## రేవంత్ రెడ్డి తీరుపై జీవన్ రెడ్డి ధ్వజం

- 'కాంగ్రెస్ ఇప్పుడు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ'
- ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆరోపణ
- కేసీఆర్ వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించిన మాజీ మంత్రి

7

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరుపై ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.



# హైదరాబాద్ పరిస్థితులపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

మొదటిపేజీ తరువాయి

ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై అపవాదులు మోపి తప్పించుకోవాలని ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ అన్నారు. కానీ ప్రజలు నిజాన్ని తెలుసుకుంటారని, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉప్పల్ ఫ్లైఓవర్ పనులపై కూడా కేటీఆర్ విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్నప్పటికీ పురోగతి లేదని తెలిపారు. తాము నిర్మించేందుకు సిద్ధమని చెప్పినా ప్రభుత్వం అంగీకరించలేదని ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని ప్రజలను కేటీఆర్ కోరారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే మళ్లీ బుల్డోజర్ రాజకీయాలు వస్తాయని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి తమకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ పై రైతుల ఆందోళన



ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పరిశ్రమల పేరుతో చిన్న, సన్నకారు రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కల్లాపూర్, రాపోల్, భట్ల చందారం వంటి గ్రామాల్లో రైతుల భూములను పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపించారు. సుమారు 1200 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటున్నారని, అందులో ఎక్కువ భాగం అసైన్డ్ భూములేనని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల భూములు కూడా ఇందులో ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. రైతులకు మరో మార్గం లేకుండా పరిస్థితి తీసుకువస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కవిత అన్నారు. మద్దతు ధర, రుణమాఫీ, ఎరువుల కొరత వంటి సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. బలవంతపు భూసేకరణను నిలిపివేసే వరకు పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు. రైతుల హక్కుల కోసం జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ ఎప్పటికప్పుడు అండగా ఉంటాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమమే మార్గమని పిలుపునిచ్చారు.

# గ్రామీణాభివృద్ధికి కొత్త దిశానిర్దేశం

**ప్రజాప్రతినిధులకు హక్కులు, బాధ్యతలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి**



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాజేంద్రనగర్‌లోని టీజీ ఐఆర్డీ కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క బుధవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. సంస్థ నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై ఆమె ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసం కోసం వినూత్నమైన ప్రణాళికలు రూపొందించాలని, అప్పుడే పల్లెల్లో నిజమైన మార్పు సాధ్యమవుతుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో టీజీ ఐఆర్డీ సీఈఓ కె. నిఖిల సంస్థ యొక్క ప్రస్తుత కార్యకలాపాలను మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లకు విజయవంతంగా శిక్షణ పూర్తి చేశామని, ప్రస్తుతం వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా జిల్లాల్లో జరుగుతున్న ఈ శిక్షణల ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. సంస్థలో ఉన్న నిపుణుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, శిక్షణ మెటీరియల్‌ను మరింత సరళంగా, సామాన్యులకు అర్థమయ్యే రీతిలో రూపొందించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.ప్రజలకు, ప్రజాప్రతినిధులకు స్థానిక సంస్థల నిధులు, విధులు మరియు హక్కులపై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని మంత్రి నొక్కి చెప్పారు. ప్రజలు తమ బాధ్యతలను, హక్కులను గుర్తించినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి పారదర్శకంగా జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అమలవుతున్న చట్టాలపై అక్కడి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని సూచించారు. దీనివల్ల గిరిజన ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. టీజీ ఐఆర్డీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి భరోసా ఇచ్చారు. సంస్థలో కొత్త ఆడిటోరియం నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూపొందించిన యాక్షన్ ప్లాన్ అమలులో ఎటువంటి జాప్యం జరగకుండా ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. దేశంలోనే అత్యున్నత శిక్షణా సంస్థగా పేరుగాంచిన టీజీ ఐఆర్డీ ప్రతిష్ఠను కాపాడేలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కోరారు. గ్రామీణ పాలనలో నాణ్యతను పెంచేలా శిక్షణా విధానాలు ఉండాలని, శిక్షణ పొందిన వారు క్షేత్రస్థాయిలో మార్పు తీసుకువచ్చేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. నిధుల వినియోగంలో పారదర్శకత, ప్రాధాన్యత క్రమంలో పనుల ఎంపికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం ద్వారా పల్లెలు స్వయం సమృద్ధి సాధిస్తాయని వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, సంస్థ ప్రొఫెసర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి సమీక్షతో టీజీ ఐఆర్డీ కార్యకలాపాల్లో కొత్త వేగం పుంజుకోనుంది.

# పీర్జాదిగూడలో బీఆర్ఎస్‌లోకి కౌన్సిలర్ల చేరిక

**మేడ్చల్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**



మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని వారికి స్వాగతం పలికారు. స్థానిక నాయకులకు అభినందనలు తెలియజేస్తూ పార్టీ బలోపేతంపై విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ లోక్‌సభ, శాసనసభ సీట్ల పెంపుపై కేంద్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరోకటని విమర్శించారు. డీలిమిటేషన్ పేరుతో బీజేపీ మరో కొత్త కుట్రకు తెరలేపుతోందని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడటంలో బీఆర్ఎస్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కే ప్రయత్నం జరిగితే సహించబోమని కేటీఆర్ హెచ్చరించారు. అవసరమైతే కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కేంద్రం తీసుకునే నిర్ణయాలపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళా సంక్షేమంపై కూడా కేటీఆర్ వ్యాఖ్యానిస్తూ, తమ ప్రభుత్వం మార్కెట్ కమిటీలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిందని తెలిపారు. శాసనసభలో మహిళా రిజర్వేషన్‌పై తీర్మానం కూడా ఆమోదించామని గుర్తుచేశారు. మహిళల సాధికారతకు బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా వాగ్దానాలు నెరవేర్చలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన ఆర్థిక సాయం, స్కూటీల వాగ్దానాలపై ప్రశ్నలు లేవనెత్తారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో అవి నిలిచిపోయాయని విమర్శించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

మొదటిపేజీ తరువాయి



ముఖ్యంగా మంథని మున్సిపాలిటీతో పాటు మంథని, ముత్తారం, కమాన్ పూర్, రామగిరి మండలాలకు చెందిన 480 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను మంత్రి శ్రీధర్ బాబు అందజేశారు. ఏళ్ల తరబడి సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఈ పథకం ఒక వరమని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గవ్యాప్తంగా దశలవారీగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. సంక్షేమ పథకాల అమలులో భాగంగా 129 మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 169 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1.84 కోట్ల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. పేదల కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, వైద్యం కోసం ఎవరూ అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ నిధులను త్వరితగతిన మంజూరు చేస్తున్నామని మంత్రి వివరించారు. విద్య వైద్య రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్ వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని 160 మంది అంగన్ వాడీ టీచర్లకు మంత్రి శ్రీధర్ బాబు స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందజేశారు. ఇకపై అంగన్ వాడీ కేంద్రాల పర్యవేక్షణ, సమాచార సేకరణ మరియు రిపోర్టింగ్ ప్రక్రియ డిజిటల్ విధానంలో సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించాలని టీచర్లకు సూచించారు. మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు. అర్హత ఉండి పథకాలు అందని వారుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. మంత్రి పర్యటనతో మంథని నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది.

# తమిళనాడులో కాంగ్రెస్ ప్రచారానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వం


**శివకాశి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వేగం పెంచింది. ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడు, తెలంగాణ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి శివకాశిలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యూహాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటరిని చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎస్.పీ. కృష్ణమూర్తితో పాటు ఇతర రాష్ట్ర నేతలు కూడా పాల్గొన్నారు. నాయకుల సమన్వయంతో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కార్యకర్తల కృషి, ఐక్యతతో పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నాయకులు పర్యటనలు కొనసాగిస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# మహిళా రిజర్వేషన్‌కు మద్దతు..

- **ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ వేడుకల నిర్వహణపై దిశానిర్దేశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**



మాజీ మంత్రి హరీశ్ రావులతో ఆయన సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలతో పాటు పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే బిల్లులపై క్షుణ్ణంగా చర్చించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుపుతూనే, నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనేది బీఆర్ఎస్ పార్టీ సుదీర్ఘ కాలపు డిమాండ్ అని కేసీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే అసెంబ్లీలో దీనిపై ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని ఆయన వివరించారు. ఈ బిల్లుకు తమ పార్టీ ఎంపీలు బేషరతుగా మద్దతు తెలుపుతారని ప్రకటించారు. మహిళా సాధికారత దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని అభివర్ణించిన ఆయన, సామాజిక న్యాయం పాటించే ఏ బిల్లుకైనా బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. అయితే, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న 24 శాతం ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గకూడదని డిమాండ్ చేశారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు సీట్లు పెరగాల్సిన చోట, జనాభా లెక్కల పేరుతో అన్యాయం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లులోని ప్రతి క్లాజును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజనపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ నేతలకు సూచించారు. అప్పటి వరకు తొందరపాటు వ్యాఖ్యలు చేయవద్దని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు, నాయకులతో ఈ విషయంలో సమన్వయం చేసుకుని ఉమ్మడి పోరాటం చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూర్చేలా, దక్షిణాదిని వెనుకబాటుకు గురిచేసేలా ఏ నిర్ణయం ఉన్నా పార్లమెంటులో అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై కూడా కేసీఆర్ ఈ భేటీలో దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేటీఆర్, హరీశ్ రావులను కోరారు. అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండుతున్న ఎండల దృష్ట్యా సభలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ భేటీతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# బొగ్గు శాఖపై సమీక్ష సమావేశం

- **ఉత్పాదకత, స్థిరమైన అభివృద్ధిపై దృష్టి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

ఈ సందర్భంగా బొగ్గు శాఖలో కొనసాగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని మంత్రి సమగ్రంగా సమీక్షించారు. పెండింగ్ పనుల స్థితిగతులను తెలుసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను మరింత మెరుగుపరచడంపై చర్చించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సరఫరా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.శాఖలో సామర్థ్యాన్ని పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని పేర్కొన్నారు. ఉత్పాదకతను పెంచే విధంగా కొత్త విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అన్నారు. బొగ్గు రంగంలో సుస్థిరతను సాధించే చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖ పనితీరును మరింత మెరుగుపరచి దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ దిశగా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆయన పేర్కొన్నారు.



# ఎల్లారెడ్డి బీసీ హాస్టల్‌లో విద్యార్థిని అనుమానాస్పద మృతి

**• బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్**

**ఎల్లారెడ్డి, కామారెడ్డి ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో బుధవారం ఎనిమిదో తరగతి విద్యార్థిని శ్రావణి (14) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. నస్రుల్లాబాద్ మండలానికి చెందిన ఈ విద్యార్థిని మరణం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గుండెపోటు కారణంగానే బాలిక మరణించిందని హాస్టల్ అధికారులు చెబుతుండగా, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**రోడ్డుపై బైఠాయించిన కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే**

విద్యార్థిని శ్రావణి మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సురేందర్, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఎల్లారెడ్డిలోని ప్రధాన రహదారిపై బుధవారం భారీ నిరసన చేపట్టారు. తక్షణమే ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని, హాస్టల్‌లో విద్యార్థులకు రక్షణ కరువైందని నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. దీనివల్ల వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

**ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం**

విద్యార్థిని మరణంపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత విషాదకరమని పేర్కొంటూ, బాధితురాలి కుటుంబానికి ₹25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ బాధ్యతలు నిర్వహి స్తున్న ముఖ్యమంత్రి ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించాలని ఆయన విమర్శిం చారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని, నాణ్యమైన భోజనం కూడా అందించలేని దుస్థితి నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేకమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వంలో చలనం లేదని ఆయన ధ్వజమెత్తారు. ఈ మృతిపై లోతైన విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# పేదలకు వరం ఇందిరమ్మ ఇళ్లు

**• రైతులకు అండగా కొనుగోలు కేంద్రాలు**

**బిక్కనూరు, కామారెడ్డి ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

మండల పరిధిలోని రామేశ్వర్‌పల్లి, భాగీర్తిపల్లి గ్రామాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

**రామేశ్వర్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం**

రామేశ్వర్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లను ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఒక గొప్ప వరమని కొనియాడారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం గృహవసతి కల్పిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణి, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**భాగీర్తిపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం**

అనంతరం భాగీర్తిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ స్వామి, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్, ఇతర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# రైతు ప్రయోజనాల కోసమే సత్యాగ్రహ దీక్ష

**• మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి**

**కామారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

అమెరికా వాణిజ్య ఒప్పందానికి (యూఎస్ ట్రేడ్ డీల్) వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన సత్యాగ్రహ దీక్షను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కాంగ్రెస్ జాతీయ యువజన కార్యదర్శి రోషిని జైస్వాల్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశీ వాణిజ్య విధానాల వల్ల దేశీయ రైతులు, వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం వల్ల విదేశీ కంపెనీలకు అధిక ప్రాధాన్యం లభించి, స్థానిక ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని ఆమె పేర్కొన్నారు. రైతు వ్యతిరేక విధానాలను యువజన కాంగ్రెస్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, సర్దార్, ఇమ్రోజ్, ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు సందీప్, జిల్లా కార్యదర్శులు అజ్మత్, భిక్నూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అన్వేష్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు కౌన్సిలర్లు మజీద్, అంజాద్, సత్యం, గణేష్, బబ్లు, లడ్డు, సిద్దిక్, జావీద్, వివిధ రైతు సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై హర్షం



**• ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి కృతజ్ఞతలు**

**భిక్కనూరు ,కామారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చొరవ చూపిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి బీజేపీ కిసాన్ మోర్చా మరియు మండల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, నేరుగా వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు హామీ పొందడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులు పండించిన మక్కలను దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. రైతుల పక్షాన నిలబడి పోరాడుతున్న ఎమ్మెల్యేకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, దేవిరెడ్డి గంగరెడ్డి, రమేష్ రెడ్డి, వలకొండ రవీందర్ రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, తిరుమలేష్, రంజిత్ కుమార్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మెరిసిన గీత కాలేజీ విద్యార్థులను అభినందించిన

**• జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్....**

**తూప్రాన్, 15 ఏప్రిల్ (నవజ్యోతి ప్రతినిధి నవీన్) :**

ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో టాపర్లుగా నిలిచిన తూప్రాన్ గీతా జూనియర్ కళాశాల విద్యార్థులను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఘనంగా సన్మానించారు. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులను మెమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని గొప్పగా నిర్దేశించుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయ చంద్రా రెడ్డి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈవో పర్వతి సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ రజిని రాఘవేందర్ గౌడ్,వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపాల్ టి. రాజు,ఇంచార్జి ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# భిక్నూర్ సిద్ధ రామేశ్వరాలయ సమస్యల పరిష్కారానికి షబ్బీర్ అలీ హామీ



**భిక్నూర్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలోని పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్ధ రామేశ్వరాలయ కమిటీ సభ్యులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు . ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చైర్మన్, డైరెక్టర్లు ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఆలయ కమిటీ విన్నవించిన సమస్యలపై షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించారు. తక్షణమే దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, ఆలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఆలయ డైరెక్టర్లు చీకటి ప్రభాకర్, నీలా అంజయ్య, రమేష్ రెడ్డి, కార్తీక్, ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ఉమ్మడి మండలంలో శుభకార్యాల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



**నిజాంసాగర్, కామారెడ్డి ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

నిజాంసాగర్ ఉమ్మడి మండల పరిధిలో బుధవారం నిర్వహించిన పలు శుభకార్యాల్లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాల్లో పర్యటించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గృహ యజమానులను అభినందిస్తూ, నూతన గృహంలో వారు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భూమేష్ కుమారుల పుట్టుపంచల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.అక్కడి నుండి బంజపల్లి గ్రామానికి చేరుకున్న మల్లికార్జున్, మాజీ ఉప సర్పంచ్ లింగా గౌడ్ మనవరాలి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులతో ఆయన స్నేహపూర్వకంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమాల్లో మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన కలీగోట వీణ

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అభినందన**



**కామారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

జాతీయ స్థాయి హాకీలో అద్భుత ప్రతిభ కనబరిచి భారత జట్టుకు ఎంపికైన కామారెడ్డి గర్ల్స్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని కలీగోట వీణను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ప్రత్యేకంగా అభినందించారు.కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వీణను శాలువాతో సత్కరించిన కలెక్టర్, ఆమె సాధించిన కృషిని కొనియాడారు. జపాన్‌లో జరగనున్న సబ్ జూనియర్ ఆసియా కప్ పోటీల్లో వీణ భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా విద్యార్థులు క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని, భవిష్యత్తులో వీణ మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రాజు, పీడీ మధుసూదన్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. వీణ సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీసీ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రవీందర్ గౌడ్

- నియామక పత్రం అందజేసిన ఆర్ కృష్ణయ్య
- బీసీల హక్కుల సాధనకు కృషి చేస్తానన్న రవీందర్ గౌడ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15, ( నవజ్యోతి ప్రతినిధి) :**

బీసీల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ బీసీ వికాస సమితి నూతన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముక్తి పేట్ రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఆయన బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఆర్ కృష్ణయ్యకు, రాష్ట్ర అధ్యక్షుడు భాశెట్టి నర్సింగరావుకు, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ బీసీ వికాస సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ నియామక పత్రం ప్రదాన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని నూతన ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వికాస సమితి అధ్యక్షుడు భాశెట్టి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి నారాయణ చారి, గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ చిలక ప్రకాష్ ముదిరాజ్, నాయకులు యాదిలాల్ స్వామి, మక్కాల్ రాజు, పండిత కృష్ణమూర్తి తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రవీందర్ గౌడ్ నియామకం పట్ల పలువురు బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## ఏటిగడ్డ సంఘంలో సిసి రోడ్ల పనులు ప్రారంభం



**సదాశివపేట, ఏప్రిల్ 15 (నవజ్యోతిప్రతినిధి) :**

సదాశివపేట మండలంలోని ఏటిగడ్డ సంగం గ్రామంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కృషి సహాకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 8 లక్షల రూపాయలతో కొత్త కాలనీలో 8వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిజన్ అమృతమ్మ, ఉపసర్పంచ్ శంభు ప్రసాద్, వార్డ్ మెంబర్లు గంగారం, మౌనికవీరన్న, మల్లేశం, దుర్గరాజు, మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు యాద గౌడ్, మన్సూర్ అహ్మద్, ఉస్మాన్ అలీ, కృష్ణ,ప్రమోద్ , ప్రశాంత్, గోపాల్, మల్లేశం, రమేష్, శేఖర్, కదిర్ మొగులయ్య, హనుమంతు ,అనిల్, సత్యం, నరేష్, శంకరయ్య ,రాజు, అక్బర్, ఉపేందర్,నాగరాజు, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపకల పై ప్రజలకు అవగాహన

### ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి.



**సదాశివపేట, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం నాడు అగ్నిమాపక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ మరియు బస్టాండులో అగ్నిమాపకాలు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ రెడ్డి మున్నాఫ్, తయాబ్, నవీన్ కుమార్, హైమద్, రవీందర్, చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల సమ్మె



**పటాన్చెరు, ఏప్రిల్ 15(నవజ్యోతి ప్రతినిధి):**

పటాన్చెరు డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ఆర్టిజన్ కార్మికుల జేఏసీ పిలుపు మేరకు మౌనవ్రతం లో భాగంగా నల్ల గుడ్డలు నోటికి కట్టుకొని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి కంపెనీ నాయకులు హాజరై నిరసన కార్యక్రమంలో మద్దతు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ న్యాయస్థానం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చేయాలని న్యాయస్థానం చెప్పిన ప్రభుత్వం యాజమాన్యం ధిక్కరించిందని భూపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ చేసి అధ్యక్షులు పర్వయ్య కార్యదర్శి రఘు,స్వరూప్, అశోక్, మురళి,స్వామి,మహేష్, శ్రీనివాస్, లక్ష్మీబాయి స్వప్న కార్మికులు పాల్గొన్నారు.

# అమెరికా వాణిజ్య ఒప్పందంతో రైతులకు ముప్ప

- జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి రోషిని జైస్వాల్‌తో బిక్కనూర్ నాయకుల భేటీ."

**బిక్కనూర్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కామారెడ్డిలో యువజన కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహ దీక్ష విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి రోషిని జైస్వాల్‌కు బిక్కనూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. సత్యాగ్రహ దీక్ష ముగిసిన అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులో నాయకులు ఆమెను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.




### రైతులకు తీరని నష్టం

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల స్థానిక రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం అమలులోకి వస్తే విదేశీ ఉత్పత్తులు భారతీయ మార్కెట్లను ముంచెత్తుతాయని, ఫలితంగా మన దేశ రైతులకు గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా చితికి పోతారని వారు పేర్కొన్నారు. అన్నదాతల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసే ఇలాంటి ఒప్పందాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. వారితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తుడుం స్వామి, బిక్కనూర్ ఉప సర్పంచ్ దుంపల మోహన్, ఇండియన్ కిసాన్ సెల్ సభ్యుడు ప్రవీణ్ విలియమ్స్, నేషనల్ భారత్ జోడో యాత్ర సభ్యుడు ప్రదీప్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైవర్ అన్న రోడ్డెక్కితే భద్రం జర

- ప్రజల ప్రాణల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం
- నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం..
- ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి....

**మనోహరబాద్, 15 ఏప్రిల్ (నవజ్యోతి ప్రతినిధి నవీన్) :**

మనోహరాబాద్ మండలంలోని కళ్లకల్ గ్రామంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అర్రైయ్–అలైవ్, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ.జీ చంద్ర శేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. ముందుగా డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించి, డ్రైవర్లకు పలు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజలు అలవాటు చేసుకోవాలనీ,తూప్రాన్ కాలకాల్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహన చోదకులు హెల్మెట్ తప్పక తీసుకోవాలన్నారు. రోడ్డు పై ప్రయాణించేటపుడు ఎదుటి వారి అజాగ్రత్తలను కూడా గమనించి ప్రయాణించాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ,ప్రతి సం; దాదాపు 7000 ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్త లే ప్రమాదాల నివారణకు మార్గమన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, ఎస్ఐ సుభాష్ గౌడ్,స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు సిబ్బంది, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# యువతకు ఆదర్శం అంబేద్కర్

- వైభవంగా శోభాయాత్ర
- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపు

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, విశ్లేషించి మన దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శమని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా యువతరం అడుగులు వేయాలని, ఆయన స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎల్లమ్మబండలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరుడు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శోభాయాత్రను ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్‌తో కలిసి జెండా ఊపి యాత్రను ముందుకు నడిపించారు. స్థానికంగా ఈ శోభాయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ఎల్లమ్మబండ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# పాదయాత్ర హామీ అమలు ఎన్టీఆర్ నగర్‌లో చెత్త తొలగింపు

- ఎమ్మెల్యే గాంధీ చొరవతో పారిశుధ్య పనులు
- దశల వారీగా అన్ని కాలనీల్లో ప్రక్షాళన
- తడి, పొడి చెత్తను వేరుగా అందించాలి

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ నగర్ కాలనీలోని పాత వాటర్ ట్యాంక్ వద్ద పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పల తొలగింపు పనులు చేపట్టినట్లు అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడంతో ఆయన జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారని, దీంతో ఈ పారిశుధ్య పనులు ప్రారంభమైనట్లు వెంకటేష్ గౌడ్ వెల్లడించారు. గతంలో ఎన్టీఆర్ నగర్, పీజేఆర్ నగర్, గురుగోవింద్ సింగ్ నగర్ కాలనీలలో పర్యటించిన సమయంలో రోడ్లపై ఉన్న వ్యర్థాలను తొలగించాలని స్థానికులు కోరారని ఆయన గుర్తుచేశారు. ఆ మాట ప్రకారం దశల వారీగా డివిజన్‌లోని అన్ని కాలనీల్లో పారిశుధ్య పనులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరించే ఆటోలకు మాత్రమే అందించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాలాలు, చెరువులు, రోడ్లపై చెత్త వేయరాదని సూచించారు. స్వచ్ఛమైన వాతావరణం కోసం జీహెచ్ఎంసీ సిబ్బంది, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లో పారిశుధ్యంపై మరింత అవగాహన పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండుగౌడ్, మల్లేష్, ఖలీమ్, నాగరాజు, సాయి, నరేష్, అక్బర్, ఎస్సార్పీ నాగేశ్వర నాయక్, ఎస్ఎఫ్ఏ మల్లేష్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# నేటి నుండి మూడు రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- విద్యుత్ శాఖ, సంగారెడ్డి టౌన్ 2

**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

నేటి నుండి మూడు రోజులు అనగా తేదీ 16.04.2026 నుండి 18.04.2026 వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా చెట్ల నరికివేత, కొత్త పోల్స్ మరియు లైన్స్ మరమ్మతుల కారణంగా సంగారెడ్డి పట్టణంలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 13:00 గంటల వరకు దశల వారిగా అన్ని ఫీడర్లు పై విద్యుత్ సరఫరాలో అంతరాయము మరియు నిలిపి వేయబడును. కావున అందరూ గమనించి తగు ఏర్పాటు చేసుకొనగలరు. అసౌకర్యానికి చింతిస్తున్నాము. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మనవి. (విద్యుత్ శాఖ, సంగారెడ్డి టౌన్ 2 సెక్షన్– 8712473168, 08455–276443).



# చెత్త సేకరణపై డీసీ ఆకస్మిక తనిఖీ

- తులసినగర్‌లో రిజిస్టర్ల పరిశీలన
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- తడి, పొడి చెత్తపై ప్రజల్లో చైతన్యం తేవాలి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15, ( నవజ్యోతి ప్రతినిధి)**

ఇంటింటి చెత్త సేకరణలో విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 డీసీ చాముండేశ్వరి హెచ్చరించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడంపై ప్రజలను చైతన్యపరచాలని, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆమె సూచించారు. బుధవారం తులసినగర్ కాలనీలో చెత్త సేకరణ జరుగుతున్న తీరును డీసీ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎటీ యజమానులు నిర్వహిస్తున్న హౌస్ హోల్డ్ రిజిస్టర్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి క్రమం తప్పకుండా చెత్త సేకరిస్తున్నారా లేదా అనే అంశంపై ఆరా తీశారు. రిజిస్టర్లలో నమోదైన వివరాలు, వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తూ పారిశుద్ధ్య సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం తులసినగర్ కాలనీ సంక్షేమ సంఘం (ఆర్డబ్ల్యూఏ) ప్రతినిధులతో డీసీ ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణలో ఎదురవుతున్న క్షేత్రస్థాయి ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా ఇంటికే వచ్చే స్వచ్ఛ ఆటోలకు అందించేలా చూడాల్సిన బాధ్యత అసోసియేషన్లపై ఉందని పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా సహించేది లేదని సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో డీసీ వెంట ఎస్ఆర్పీ, ఎస్ఎఫ్ఏ తదితరులు పాల్గొన్నారు.

# ముందుగా బయలుదేరండి.. సురక్షితంగా చేరండి

- విద్యార్థులకు అదనపు డీసీపీ సుదర్శన్ దిశానిర్దేశం
- జెనెసిస్ స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు
- హెల్మెట్ వాడకంపై అపోహలు వీడాలని సూచన




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవాలనే తొందరపాటు, జీవన విధానంలో మార్పులు, నిద్రలేమి కారణంగానే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని కూకట్‌పల్లి అదనపు డీసీపీ సుదర్శన్ ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారులు ఎల్లప్పుడూ "స్టార్ట్ ఎర్లీ – గో స్లోలీ – రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లిలోని జెనెసిస్ స్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మానవ ప్రాణం ఎంతో అమూల్యమైనదని, ప్రాణాలను కాపాడుకుంటూ తమపై ఆధారపడిన కుటుంబాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనే అపోహతో కొందరు ప్రాణాలను పణంగా పెడుతున్నారని, ఇలాంటి నిర్లక్ష్యం అత్యంత ప్రమాదకరమని సుదర్శన్ హెచ్చరించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకువచ్చేందుకే ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సులో జెనెసిస్ స్కూల్ విద్యార్థులతో పాటు కూకట్‌పల్లి లా అండ్ ఆర్డర్ ఎస్హెచ్ఓ, ట్రాఫిక్ ఎస్హెచ్ఓ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన నాలా విస్తరణ పనులు

- వర్షా కాలంలోగా పూర్తి చేయాలి
- నాణ్యతలో రాజీ పడొద్దు: ఆరెకపూడి గాంధీ
- రూ. 8.76 కోట్లతో ధరణి నగర్ నాలా అభివృద్ధి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 15, (నవజ్యోతి ప్రతినిధి) :**

దశాబ్దాలుగా ప్రజలను వెంటాడుతున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. వర్షాకాలంలోపు నాలా విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, పనులు జరిగే సమయంలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాలా విస్తరణ పనులను ఎస్ఎన్‌డీపీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆరెకపూడి గాంధీ, తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరికి చెరువు అలుగు నుంచి ప్రేమ్ సరోవహర్ అపార్ట్‌మెంట్స్ వరకు అసంపూర్తిగా ఉన్న నాలా విస్తరణ, ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణాన్ని రూ. 8.76 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని, ప్రణాళికను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో వరదలు వస్తే స్థానికులు తీవ్ర ఆందోళన చెందేవారని, భవిష్యత్తులో ఆ పరిస్థితి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని గాంధీ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలకు ఉపశమనం కలిగించే ఈ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షపు నీటి ప్రవాహం సాఫీగా సాగేలా లెవల్స్ నిర్ధారించుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఆటంకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ అరుణ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాశినాథ్ యాదవ్, లక్ష్మణ్ రావు, స్థానికులు పాల్గొన్నారు.

# డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ శోభయాత్ర

- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు.



**సదాశివపేట, ఏప్రిల్ 15 (నవ జ్యోతిప్రతినిధి) :**

డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఎన్నో సేవలు చేశాడని, దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు కృషిచేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. భారత రాజ్యాంగం గొప్పదని యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం వైస్ చైర్పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకొని రాజ్యాంగ విలువలను ఆచరణాలు పెట్టాలని, సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ శోభయాత్ర హరిజనవాడలోని అంబేద్కర్ విగ్రహం నుండి మొదలుకొని గొల్ల కేరి , శాస్త్రి రోడ్డు, బస్టాండు, సుభాష్ రోడ్డు గాంధీ చౌక్ మీదుగా శోభయాత్ర లో యువకులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శోభయాత్రను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అరుణ్, మనీ, లాజర్, నితిన్, దిలీప్, నరేష్, శశి, సాయి, వినోద్, అర్జున్, మోహిన్, జీవన్, నరసింహ, సుధాకర్, సిద్దు, జమీర్, ఉస్మాన్, సాజన్, కదిరి తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**పటాన్చెరు, ఏప్రిల్ 15(నవజ్యోతి దినపత్రిక) :**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో కో–ఆప్షన్ సభ్యుల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారిక నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేశారు. ఇదే సందర్భంగా గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీలకు సంబంధించిన కో–ఆప్షన్ సభ్యుల ఎన్నికల ప్రక్రియపై కూడా స్పష్టత ఇచ్చారు. ఈ ఎన్నికల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయడానికి మున్సిపల్ అధికారులు పత్రికా ప్రకటనను జారీ చేశారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, షెడ్యూల్, మార్గదర్శకాలను అర్హులైన అభ్యర్థులు జాగ్రత్తగా పరిశీలించి, నిర్ణీత విధానంలో పాల్గొనాలని సూచించారు. ప్రజలకు పారదర్శక సమాచారం అందించడమే లక్ష్యంగా ఈ ప్రకటనను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.




# కుండ భానుచందర్ కు దళిత రత్న అవార్డు

**మేడ్చల్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్ కు దళిత రత్న అవార్డు అందుకున్నారు డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి సంద ర్భంగా ఏప్రిల్ 14న హైదరాబాద్ నగరం లోని రవీంద్రభారతిలో కుండ భానుచందర్ కు దళితరత్న అవార్డ్ ఎమ్మార్పీఎస్ కళామండలి అధ్యక్షులు న్ వై అశోక్ మాదిగ చేతుల మీదుగా ప్రధానం చేశారు. కుండ బానుచందర్ చేసినట్టు అనేక సేవలను, ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి, భానుచందర్ కు ఈ అవార్డు ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కుండ భాను చందర్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఇందుకు సహకరించిన పెద్దలకు, దళితరత్న అవార్డు రావడానికి , నా సేవలను నా ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి నాకు అవార్డు ఇవ్వడం దళిత రత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, నాకు సహరించిన పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కుండా భానుచందర్ పేర్కొ న్నారు. దళిత రత్న అవార్డు తీసు కున్న తర్వాత నాపై బాధ్యత మరింత పెరిగిందని, దానికి అనుగుణంగా తప్పకుండా పని చేస్తానని ఉండ భానుచందర్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు అశోక్ మాదిగ, అంబేద్కర్ జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ మెంబర్ రాపగా అశోక్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బాలకృష్ణ, బిక్షపతి, కుండ ప్రవీణ్, శివ, శివ కృష్ణ, బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# యర్రవళి బాలనర్సింహకు 'దళిత రత్న' పురస్కారం

**మేడ్చల్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న యర్రవళి బాలనర్సింహకు ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డు లభించింది. నగరంలోని రవీంద్రభారతి వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్.వై. అశోక్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.అవార్డు స్వీకరించిన అనంతరం బాలనర్సింహ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు లభించిన ఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రకటించారు. తన సేవా దృక్పథాన్ని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అణగారిన వర్గాల అభివృద్ధికి శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఆపదలో ఉన్న వారికి, వెనుకబడిన వర్గాల వారికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ కొనసాగుతాయని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, దళిత సంఘాల నాయకులు పాల్గొని బాల నర్సింహను అభినందనలతో ముంచెత్తారు.

# రాష్ట్రంలో 3వ ర్యాంక్ సాధించిన ఔషపూర్ విద్యార్థిని ధీక్షితకు ఘన సత్కారం

- మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అభినందనలు
- వైయస్ రెడ్డి ట్రస్ట్ నుంచి పూర్తి సహకారం హామీ

**ఘట్కేసర్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలోనే 3వ ర్యాంక్ (467/470) సాధించిన ఔషపూర్ గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు డ్యాగల ధీక్షితను మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఘనంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ధీక్షిత తల్లిదండ్రులు డ్యాగల సంతోష్ కుమార్, డ్యాగల మమతలను కూడా అభినందిస్తూ, వారి ప్రోత్సాహమే ఈ విజయానికి ప్రధాన కారణమని కొనియాడారు. ఆడబిడ్డగా పుట్టి ఇంత గొప్ప ప్రతిభ కనబరిచి ఔషపూర్ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిందని ప్రశంసించారు.భవిష్యత్తులో ధీక్షిత ఉన్నత విద్య కోసం ఎలాంటి సహాయం అవసరమైనా వైయస్ రెడ్డి ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి, కాసుల వెంకటేష్ గౌడ్, మహేష్, సాయిలు,ఎస్ కే సలీం తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో పోషణ పై అవగాహన కార్యక్రమం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గడ్డలదోరిగూడెం గ్రామంలో అక్షరాభ్యాసం, శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిసిఎస్ సూపర్వైజర్ జి.లక్ష్మి పిల్లల పోషణ స్థితి, మెదడు అభివృద్ధి, తొలి వెయ్యి రోజుల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు, మిల్లెట్స్ ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు సాయమ్మ, వరలక్ష్మి కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారానికి సంఘం ముందుంటుంది

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని రైతు సంఘము 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంఘం ప్రముఖ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేవిరెడ్డి కోటిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రైతు సంఘం రైతుల హక్కుల సాధనలో, వ్యవసాయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం నాయకులు అశోకరెడ్డి, మండల నాయకులు మల్లారెడ్డి, పోలు రాజు, ఆవుల లచ్చయ్య, లెనిన్ రెడ్డి, మండల దుర్గయ్య, బ్రహ్మానందరెడ్డి, మాదికుంట్ల వెంకటరెడ్డి, కట్టా వెంకటరెడ్డి, దేవిరెడ్డి సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతు నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమానికి కృషి చేయాలని నిర్ణయించారు.




# బిక్కనూరులో బీఆర్ఎస్ నాయకుల నిరసన



- **విద్యార్థిని శ్రావణి మృతిపై విచారణకు డిమాండ్**

**బిక్కనూరు, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

ఎల్లారెడ్డి బీసీ బాలికల వసతి గృహంలో ఎనిమిదో తరగతి విద్యార్థిని శ్రావణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై బిక్కనూరులో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఆందోళన చేపట్టిన మాజీ ఎమ్మెల్యే సురేందర్ మరికొందరు నాయకులను పోలీసులు తొలుత గోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు, ఆ తదుపరి అక్కడి నుండి బిక్కనూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న బిక్కనూరు మండల బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని అరెస్టయిన వారిని పరామర్శించారు. విద్యార్థిని మరణానికి హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని, దీనిపై ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ₹25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు రక్షణ కరువైందని, తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిక్కనూరు మాజీ సర్పంచ్ తునికి వేణు, జనరల్ సెక్రెటరీ అత్తెల్లి శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ సాయ గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మీ నిర్లక్ష్యానికి ఒక కుటుంబాన్ని రోడ్డున పడేయొద్దు

- **మీ జాగ్రత్తే మీ మీ కుటుంబానికి అమూల్యం...**
- **కలెక్టర్ ప్రతిమ సింగ్,ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్పి శ్రీనివాస్ రావు...**
- **తూప్రాన్ లో రోడ్డు సేఫ్టీ అవగాహనాలో విద్యార్థులు మానవహారం...**



**తూప్రాన్, 15 ఏప్రిల్ ( నవజ్యోతి ప్రతినిది నవీన్ ) :**

నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలి తీసుకుంటుందని మీ కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తుందని ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్,మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి, మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు,ఈ సందర్భంగా తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తాలో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మల్టి జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎస్పీ శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని పోలీసులు వివరించారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణ నష్టం మరియు తీవ్ర గాయాల నుండి రక్షణ కల్పిస్తుందని తెలియజేశారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం చట్ట విరుద్ధమే కాకుండా ప్రమాదకరమని హెచ్చరించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే ఇతరులను కూడా హెల్మెట్ వినియోగంపై ప్రోత్సహించాలని సూచించారు. సందర్భంగా డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి కంటిచూపు పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ“మీ జీవితం మీ కుటుంబానికి అమూల్యం – హెల్మెట్ ధరించండి, సురక్షితంగా ఉండండి” అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులతో కలిసి మనవహరంలో రోడ్ సేఫ్టీ భద్రత నియమాలపై విద్యార్థులతో చేపట్టి రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, సిఐ లు రంగాకృష్ణ, వెంకట రాజ గౌడ్, జాన్ రెడ్డి, ఎస్ఐ లు గంగరాజు, యాదగిరి-2, మున్సిపల్ చైర్ పర్సన్ రజిని , వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డి, ఎంఈఓ పార్వతీ సత్యనారాయణ, స్థానిక తహసిల్దార్ పోలీస్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# జోనల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కమిషనర్ జి సృజన ఐఏఎస్ సమీక్ష సమావేశం

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 15 (నవ జ్యోతి ప్రతినిధి) :**




శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై సిఎంసి కమిషనర్ జి సృజన ఐఏఎస్ బుధవారం జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్., ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, యూబీడీ, యూసీడీ విభాగాల అధికారులు పాల్గొన్నారు. గడువులోగా పనులు పూర్తి: ప్రస్తుతం కొనసాగుతున్న పనులన్నింటినీ '99 రోజుల ప్రోగ్రాం'లో భాగంగా జూన్ 2nd, 2026 లోపు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. కనీసం 190 పనులను ఈ గడువులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. రోడ్ల నిర్వహణ: జోన్‌లోని అన్ని రోడ్లకు ఎండ్-టు-ఎండ్ కార్పెటింగ్ చేయాలని, ఎక్కడా గుంతలు లేకుండా జూన్ 2 లోపు మరమ్మతులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. మురుగునీటి కాలువల పూడికతీత: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ చివరి నాటికి జోన్ అంతటా పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం: వీధి దీపాల సమస్యలపై అసిస్టెంట్ ఇంజనీర్లు తక్షణమే స్పందించాలని, ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఆస్తుల వివరాలు: క్రీడా ప్రాంగణాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి ప్రభుత్వ ఆస్తుల పూర్తి సమాచారాన్ని సేకరించాలని, ఖాళీ స్థలాలకు 10 రోజుల్లోపు హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరిశుభ్రత & దోమల నివారణ: చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు మే చివరి నాటికి పూర్తి కావాలని, దోమల నివారణకు ప్రతి 10 రోజులకు ఒకసారి ప్రతి ప్రాంతంలో ఫాగింగ్/స్ప్రేయింగ్ జరిగేలా షెడ్యూల్ రూపొందించాలని కమిషనర్ తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి: జంక్షన్ల సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత నిధులను వినియోగించుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, విభాగాల మధ్య సమన్వయంతో పనిచేస్తూ లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**నల్లగొండ, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన “అరైవ్ – అలైవ్” కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు అడూర్లి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్‌బెల్ట్





వినియోగం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డైయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, సూర్యపేట జిల్లా ఎస్పీ నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత, రాంరెడ్డి స్వరోతం రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**



జిల్లాలో ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లో చేపట్టిన స్కూల్ కాంపౌండ్ వాల్స్ , పాఠశాలల మరుగుదొడ్లు, జీపీ బిల్డింగ్స్, మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులు నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతతో చేపట్టి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న పనుల ప్రగతి సంతృప్తికరంగా లేని చోట వెంటనే చర్యలు తీసుకోవాలని, పనుల్లో ఆలస్యం జరగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు . ముఖ్యంగా పాఠశాలల్లో కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్స్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు భద్రతా వాతావరణం కల్పించాలని అన్నారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని, ఈ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, పనుల నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు తమ తమ విభాగాల పనుల ప్రగతిపై వివరాలు సమర్పించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, డీఈఓ వెంకటేశ్వర్లు, పీడీ డిఆర్డిఏ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలతో మరోసారి అగ్రస్థానంలో ఐఐటీ రామయ్య ఇష్టా విద్యార్థులు

**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో ఇష్ట జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరోసారి అద్భుత ప్రతిభ కనబరిచి అగ్రస్థానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అన్ని విభాగాల్లోనూ అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల సమర్థ మార్గ దర్శకత్వం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ విజయోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ హాజరై, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక వర్గం, తల్లిదండ్రులు విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి.సాయి వెంకట్ 991 మార్కులు, మురళీ కిరణ్ 989 మార్కులు,.పూజిత, బి.అనన్య, బి.నక్షత్ర 989 మార్కులతో మెరిశారు. అదేవిధంగా 950 పై మార్కులతో 42 మంది విద్యార్థులు నిలిచారు. బైపీసీ విభాగంలో కె.వైష్ణవి 990 మార్కులు సల్సబీల్ ఫాతిమా 985, అదీబా ఖాతూన్ 979 మార్కులు సాధించారు. 950 పై







మార్కులతో ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు. సీఈసీ విభాగంలో ఫుర్కాన్ ఉర్ రహ్మాన్ 946 మార్కులతో ,ఎంఈసీ విభాగంలో జె.నందిని యాదవ్ 969 మార్కులతో అగ్రస్థానాలలో నిలువుగా, 900 పై మార్కులతో ముగ్గురు విద్యార్థులు నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కూడా కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో డి. వైభవి, వి.వైష్ణవి, సోఫియా తస్కీన్ తలా 467 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. వి.అనన్య, ఎం.డి.మజీద్ 465 మార్కులు సాధించగా, 450పై మార్కులు 36 విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎం.అనుస్రీ 436, వై.జోష్నా 432, ఎస్.అఖిల 431 మార్కులు సాధించారు. అదేవిధంగా 420 పై మార్కులను ఐదుగురు విద్యార్థులు సాధించారు. సీఈసీ విభాగంలో సుమ వర్షిణి 473 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. సిబిన్ సంతోష్ 465 మార్కులతో ప్రతిభ చూపగా,451 మార్కులతో సి అనన్య నిలిచారు,460 పై మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఎంఈసీ విభాగంలో టి.భవిష్య 491 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు, సాత్విక 485, అమూల్య 483 మార్కులను సాధించారు.455 పై మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఇదిలా ఉండగా, ఐఐటీ జేఈఈ మెయిన్స్ సెషన్-1లో ఈ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు అర్హత సాధించడం ప్రత్యేకంగా చెప్పుకోదగిన విషయం. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల నిబద్ధత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వినోద్ కుమార్, కార్తీక్ కోట, ప్రిన్సిపల్ డాక్టర్ డి.రవి కిరణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం తో పాటు కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూమిని 45 రోజులలో ప్రభుత్వ పొజిషన్‌లోకి తీసుకురావాలి

**• జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

జహీరాబాద్ పారిశ్రామిక వాడలోని జాతీయ పెట్టుబడి మరియు తయారీ మండలి (నిమ్జ్) పరిధిలో మొదటి దశలో సేకరించిన 3245 ఎకరాల భూమిని 45 రోజులలో పూర్తిస్థాయిలో ప్రభుత్వ పొజిషన్‌లోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ భూమిని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు వెంటనే అప్పగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, నిమ్జ్, టీజీఐఐసీ అధికారులు, ఏఈఓలు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మొదటి దశలో 3245 ఎకరాల భూమిని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్-I పరిధిలో మిగిలి ఉన్న ఎల్గోయి, సిద్ధాపూర్, చిలేపల్లి, ముంగి, రుక్మాపూర్, హద్నూర్ గ్రామాల్లోభూములు స్వాధీనపర్చుకోవడానికి సర్వే నిర్వహణ కోసం ప్రత్యేకంగా 6 బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి బృందంలో




రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, ప్రతిరోజు సమీక్ష ద్వారా పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఫెన్సింగ్ క్లియరెన్స్, రోడ్ల విస్తరణ పనులను సమగ్రంగా చేపట్టాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటల కోత సమయాన్ని పరిగణనలోకి తీసుకుని పంటలు పూర్తయ్యిన వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా ఫెన్సింగ్ తొలగించే వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. అలాగే చెట్లు, పొదలు, రాళ్లు వంటి అవరోధాలను పూర్తిగా తొలగించి, భూమిని సమానంగా లెవెలింగ్ చేసే పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశిం చారు. రోడ్ల లొకేషన్‌ను వెంటనే ఖరారు చేసి, విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు , కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్స్ ప్రత్యేక అధికారిణి విశాలాక్షి,టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ విట్టల్ , జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా , జహీరాబాద్ డి ఎస్ పి సైదులు నాయక్ నిమ్జ్ డిప్యూటీ తహసీల్దారు ఆనంద్ కుమార్, వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎల్ పి జి గ్యాస్ కొరత లేదు

**• ఇంటి వద్దకే సరఫరా**

**• జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య .**

**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

జిల్లాలో LPG వంట గ్యాస్ కొరత లేదని, ప్రతి ఇంటికీ గ్యాస్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఎల్పిజి సరఫరా మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి లతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, పోలీస్ శాఖల అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన వంట గ్యాస్‌ను ఇంటి వద్దకే సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో



గ్యాస్ సరఫరా పరిస్థితిపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్,. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ కొరత రాకుండా ఎల్పిజి సరఫరా కొనసాగించాలని సూచించారు. గ్యాస్ పంపిణీలో అక్రమాలు జరగకుండా విజిలెన్స్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి, అక్రమ నిల్వలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డిమాండ్‌కు అనుగుణంగా సరిపడా స్టాక్ ను నిర్వహించడంతో పాటు అదనంగా 15 శాతం నిల్వలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు . అలాగే గ్యాస్ ఏజెన్సీలు అవసరమైన స్టాక్‌ను ముందుగానే సమకూర్చుకుని, వినియోగదారుల నిజమైన బుకింగ్‌లను కచ్చితంగా పరిశీలించాలని సూచిం చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని ఇంటింటికీ వంట గ్యాస్ సరఫరా జరిగేలా అధికారులు కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఏం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి (ఇంచార్జ్ ) రాజేశ్వర్ ,రవాణా శాఖ అధికారిణి అరుణ , సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, డి ఎల్ ఏం ఓ ఏం అనిల్ కుమార్ , ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పి.ప్రతాప్ రెడ్డి, జె.మురళీధర్ రెడ్డి, వై.వినోద్ కుమార్, పోలీస్ శాఖ అధికారులు , సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు .

# బీహార్ లో బీజేపీకి చారిత్రక విజయం

**పాట్నా, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

పాట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జేడీయూ నేతలు విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. దీంతో రాష్ట్రంలో బీజేపీ ప్రత్యక్ష నాయకత్వానికి మార్గం సుగమమైంది. ప్రమాణ స్వీకారానికి ముందు సామ్రాట్ చౌదరి రాజ్‌వంశీ నగర్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### తలపాగా శపథం నెరవేర్చుకున్న సామ్రాట్

1990లో రాజకీయాల్లోకి ప్రవేశించిన సామ్రాట్ చౌదరి, 1999లోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 2018 నుంచి బీజేపీలో కీలక నేతగా ఎదుగుతూ వచ్చారు. నితీశ్ కుమార్ బీజేపీతో విడిపోయి మహాఘటబంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సమయంలో, శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న సామ్రాట్ చౌదరి ఒక శపథం చేశారు. నితీశ్‌ను సీఎం పదవి నుంచి దించేంత వరకు తన తలపాగా (మురైఠా) తీయనని ప్రతిజ్ఞ చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆ శపథాన్ని నెరవేర్చుకున్నారు.

### అనుభవజ్ఞులైన డిప్యూటీ సీఎంలు

నూతన ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఇద్దరూ పరిపాలనలో అనుభవజ్ఞులు. ముఖ్యంగా విజేంద్ర ప్రసాద్ యాదవ్‌కు 'కోసీ ప్రాంత రాజకీయ చాణక్యుడు' అనే పేరుంది. 1990 నుంచి వరుసగా ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్న ఆయన, విద్యుత్ రంగంలో అభివృద్ధితో ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. సామ్రాట్ చౌదరి నాయకత్వంలో ఈ అనుభవజ్ఞులైన నేతలతో కూడిన కొత్త ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని ఎలా ముందుకు తీసుకెళ్తుందో అన్నది ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది.

# సంభాషణ, ప్రభావంపై గీతంలో కార్యశాల



**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఏప్రిల్ 21న ఉదయం 9.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు 'సంభాషణ, ప్రభావం'పై ఒకరోజు స్వీయ నైపుణ్యాల పెంపుదల కార్యశాలను నిర్వహించనుంది. సీఏఐఏకు చెందిన మోసెస్ కొటికెల ప్రకారం, విద్యా వాతావరణాలలో ఒక కీలకమైన నాయకత్వ సామర్థ్యాన్ని, అంటే, ప్రభావితం చేయగల సామర్థ్యంతో కూడిన సమర్థవంతమైన సంభాషణను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించినట్టు తెలిపారు. ఈ నైపుణ్యాలు విశ్వవిద్యాలయ నాయకులకు విభిన్న భాగస్వాములను ఏకం చేయడానికి, విశ్వాసాన్ని పెంపొందించడానికి, సంస్థాగత దృక్పథాన్ని సమన్వయ చర్యలుగా మార్చడానికి వీలు కల్పిస్తాయన్నారు. సంక్లిష్టమైన విద్యా వ్యవస్థలలో మార్పును తీసుకురావడానికి, విభేదాలను పరిష్కరించడానికి, సహకారాన్ని పెంపొందించడానికి, వ్యక్తులను ప్రేరేపించడానికి కూడా ఇవి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయం యొక్క మేధోపరమైన గుర్తింపునకు బ్రాండ్ అంబాసిడర్లుగా నాయకులు పనిచేస్తారని గుర్తిస్తూ, అధ్యాపకులు, విద్యా నాయకులు తరగతి గదులు, సమావేశాలు, సహకారాలు, విద్యార్థుల కార్యక్రమాలలో సంస్థ ప్రాతినిధ్యాన్ని మెరుగుపరచడంపై ఈ కార్యశాల దృష్టి సారిస్తుందని తెలియజేశారు. ఈ కార్యశాలలో, ఉపన్యాసాలు, ప్రజెంటేషన్లు, విద్యాసంబంధ చర్చలను మరింత ఆసక్తికంగా, ప్రభావవంతంగా మార్చే లక్ష్యంతో 'అకడమిక్ ఇంపాక్ట్ కోసం కథలు చెప్పడం' అనే అంశంపై ఒక మాస్టర్ క్లాస్ ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనేవారు జాతీయ, అంతర్జాతీయ విద్యా వేదికలలో సంస్థాగత బలాలను సమర్థవంతంగా వ్యక్తీకరించడం, ప్రదర్శించడం కూడా నేర్చుకుంటారని వివరించారు. దీనికి అదనంగా, ఈ కార్యక్రమం తరగతి గదిలో భాగస్వామ్యాన్ని పెంచడానికి, విషయ నైపుణ్యానికి అతీతంగా అభ్యాస అనుభవాలను సుసంపన్నం చేయడానికి ఆచరణాత్మక వ్యూహాలను పరిచయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యశాలలో కోహెన్-బ్రాడ్ ఫోర్డ్ ప్రభావ నమూనాని అనువర్తించడం ఒక కీలక అంశంగా ఉంటుందన్నారు. ఇది విద్యాసంబంధిత కార్యక్రమాలలో సమన్వయం, విశ్వసనీయతను పెంపొందించడానికి, పాల్గొనేవారికి సానుభూతి పటాలు, ప్రభావ విలువలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సంస్థాగత సందర్భాలకు అనుగుణంగా చర్చలు, వాస్తవ జీవిత దృశ్యాలు, ఆత్మపరిశీలన వ్యాయామాలను మిళితం చేస్తూ, అత్యంత ముఖాముఖిగా ఉంటుందన్నారు. ఐటీ, తయారీ, బీఎఫ్ఎస్ఐ, ఫార్మాస్యూటికల్స్, జీసీసీలు, విద్యారంగంతో సహా పలు రంగాలలో 26 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న నాయకత్వం, ప్రవర్తనా సలహాదారు జూజర్ శుక్లా హస్తక్ ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొంటారని తెలిపారు. వ్యక్తులు, సంస్థలు తమ అత్యున్నత సామర్థ్యాన్ని గ్రహించేలా చేయడంలో బలమైన దృష్టితో, ఆమె ఆచరణాత్మక అంతర్దృష్టులు, ప్రతిబింబిత అభ్యాస పద్ధతుల యొక్క విశిష్టమైన సమ్మేళనాన్ని తీసుకొస్తారని వివరించారు.

# రేవంత్ రెడ్డి తీరుపై జీవన్ రెడ్డి ధ్వజం

**• పార్టీ సూచనలు కాకుండా ప్రభుత్వం చెప్పినట్లే పార్టీ నడుస్తోందని విమర్శ**

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీపై హైకమాండ్ పట్టు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డికి సంబంధించిన 'ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ'గా మారిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణి వల్ల పార్టీ మనుగడకే ప్రమాదం ఏర్పడిందని ఆయన హెచ్చరించారు.పార్టీలో ప్రజాస్వామ్యం కరువైందని, కనీసం ఎమ్మెల్యేలకు కూడా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ లభించడం లేదని జీవన్ రెడ్డి ఆరోపించారు. సాధారణంగా పార్టీ తీసుకునే విధానపరమైన నిర్ణయాల మేరకు ప్రభుత్వం నడుస్తుందని, కానీ ఇప్పుడు పరిస్థితి తలకిందులైందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చెప్పినట్లుగా పార్టీ నడుస్తోందని, రేవంత్ రెడ్డి నిర్ణయాల వల్ల కాంగ్రెస్ పార్టీ అస్తిత్వం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులను గౌరవించడం లేదని, పార్టీని రేవంత్ రెడ్డి క్రమంగా ఖతం చేస్తున్నారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తన వయసును గౌరవించి ఎప్పుడూ 'అన్న' అని పిలుస్తారని గుర్తు చేసుకున్నారు. కేసీఆర్‌కు ప్రజలంటే అపారమైన గౌరవం ఉందని, ఆయన వ్యక్తిత్వం రేవంత్ రెడ్డి లాంటిది కాదని ప్రశంసించారు. కేసీఆర్ హయాంలో కనీసం సంప్రదింపులకు అవకాశం ఉండేదని, ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా కేసీఆర్ ఇచ్చే గౌరవం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలపై కూడా జీవన్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. తాను ఏ పార్టీలో ఉన్నా ఆఖరి వరకు ప్రజల కోసమే పోరాడతానని స్పష్టం చేశారు. పార్టీ మారుతున్నారా లేదా అనే విషయంపై సూటిగా సమాధానం చెప్పకపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల పట్ల తాను తీవ్ర అసంతృప్తితో ఉన్నానని ఆయన మాటలను బట్టి తెలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యతని, పదవుల కోసం పాకులాడబోనని ఆయన వెల్లడించారు.జీవన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. ముఖ్యంగా సొంత పార్టీ ముఖ్యమంత్రిపైనే సీనియర్ నాయకుడు బహిరంగంగా విమర్శలు చేయడం కాంగ్రెస్ శ్రేణులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రానున్న రోజుల్లో పార్టీ అధిష్టానం ఈ విషయంలో జోక్యం చేసుకుంటుందా లేదా అనేది వేచి చూడాలి. జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి వర్గం ఎలా స్పందిస్తుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఘన సన్మాన కార్యక్రమం





**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి) :**

సంగారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీష్, జనరల్ సెక్రెటరీ ముజీబ్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్, కోశాధికారి ఉమాదేవిలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి వేల్పూరు రవిల ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగుల సమస్యలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ముఖ్యంగా పీఆర్సీ, సీపీఎస్, డీఏ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాయిలు ఆలస్యమవుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడంలో ఉద్యోగులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. ఇంకా, ఈ నెల 17వ తేదీన టీజీఈ జేఏసీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి సామూహిక నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జనరల్ సెక్రెటరీ ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగులకు అందాల్సిన హక్కులు, ప్రయోజనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్, కోశాధికారి ఉమాదేవి కూడా ఉద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జావిద్ అలీకి మరియు రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు నిర్మల రాజకుమారి లకు కేక్ కట్ చేసి రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు ఉద్యోగులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్ వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, రాష్ట్ర హెచ్ డబ్ల్యు ఓ సంఘం అధ్యక్షులు భాస్కర్, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు బలరాం జిల్లా ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకులకు అభినందనలు తెలిపారు.

# తెలంగాణపై నిప్పుల వాన

- **నిజామాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత**
- **ఎండల ధాటికి అల్లాడుతున్న రాష్ట్రం.. జాగ్రత్తలు తప్పనిసరి**



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు భగభగలాడుతున్నాయి. భానుడి భగభగలకు రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 43 డిగ్రీల మార్కును దాటగా, రానున్న మూడు రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండబోతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి మరియు హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని అధికారులు సూచిస్తున్నారు.

రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉంది. ఎండ తీవ్రతతో పాటు వడగాలులు కూడా తోడవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం 11 గంటల నుంచే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాబోయే 72 గంటల పాటు రాష్ట్రంలో వడగాల్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈరోజు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. వడగాలులు వీచే అవకాశం ఉన్న జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరియు గర్భిణులు ఎండల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.

# కూటమి ప్రభుత్వంపై జగన్ ఘాటు విమర్శలు

- **మళ్లీ అధికారంలోకి వస్తామన్న ధీమా**

**నెల్లూరు, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన అన్యాయంగా కొనసాగుతోందని ఆరోపించారు. దేవుడు అన్నీ చూస్తున్నాడని, త్వరలోనే పరిస్థితులు మారతాయని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా జగన్ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని గుర్తుచేశారు. రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తయ్యాయని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు.2024 మార్చి 12న జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని జగన్ గుర్తుచేశారు. అయితే ఇప్పటికీ మత్స్యకారులకు హార్బర్‌ను ఎందుకు అప్పగించ లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాంతం నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇదే సమయంలో నారా లోకేశ్ పర్యటన తర్వాత సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిన ఘటనపై జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ ఘటనకు కారణమని, అందుకే ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని పేర్కొన్నారు. బోట్లు ఎత్తుకెళ్లిన వారికీ ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో మూడు సంవత్సరాల్లో పరిస్థితులు మారుతాయని, తిరిగి తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


# డీలిమిటేషన్‌పై సీఎం స్పందించాలి: వైఎస్ షర్మిల

**- ఏకగ్రీవంగా వ్యతిరేకించాలని పిలుపు**

**అమరావతి, ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

కేంద్రం ప్రతిపాదించిన 2011 జనాభా లెక్కల ఆధారిత డీలిమిటేషన్ ప్రక్రియపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ రాష్ట్ర ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని, రాజకీయ మరియు ఆర్థిక భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బహిరంగ లేఖ రాస్తూ, డీలిమిటేషన్ అంశాన్ని అత్యవసర పరిస్థితిగా పరిగణించాలని కోరారు. ఈ ప్రతిపాదన వల్ల ఆంధ్రప్రదేశ్ తన స్వరాన్ని మాత్రమే కాదు, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దక్షిణ రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఉన్న ఈ డీలిమిటేషన్ ప్రతిపాదనను బహిరంగంగా వ్యతిరేకించాలని సీఎం చంద్రబాబును కోరారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 లోక్‌సభ, 11 రాజ్యసభ సభ్యులను పార్టీ భేదాలు లేకుండా ఏకతాటిపైకి తీసుకువచ్చి, పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో అన్ని పార్టీలూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల సూచించారు. ప్రతిపాదిత డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరించే తీర్మానం ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాకుండా ప్రజల హక్కులను కాపాడే రాజ్యాంగ బాధ్యతగా చూడాలని షర్మిల స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




**మునిపల్లి ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

ప్రజాపాలనలో భాగంగా రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ వంటి అంశాలపై అవగాహన కలిగించేందుకుగాను అరైవ్ –అలైవ్ కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహిస్తున్నట్టు వోక్సన్ యూనివర్సిటీ పేర్కొంది. 500 మందికి పైగా విద్యార్థులచే చేపట్టే ఈ అవగాహన సదస్సుకు సంగారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ హాజరుకానున్నట్టు యూనివర్సిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు మరియు ప్రతిజ్ఞ అతిథులకు సన్మాన కార్యక్రమం వంటి అంశాలు ఉంటాయని యూనివర్సిటీ పేర్కొంది.

## నాలుగు దశాబ్దాల.. ఆత్మీయ సమ్మేళనం

**నిజాంపేటలో కలిసిన పూర్వ విద్యార్థులు.**




**రామాయంపేట,(నిజాంపేట) ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985–86వ సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నిజాంపేట శ్రీ రేణుక మాత ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనంలో కార్యక్రమాన్ని నిర్వహించి తమ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలను పొందారు. ఈ కార్యక్రమంలో గురువులు జనార్దన్, మల్లయ్య, బాలయ్య, తిరుమల రావు, పూర్వ విద్యార్థులు కట్ట ప్రభాకర్, మావురం ప్రభాకర్, పోలు బాలయ్య, మంజీరా సుధాకర్, బ్రహ్మచారి, నాగాగౌడ్, నాగయ్య, కౌసల్య, పద్మ, వెంకటలక్ష్మి , ప్రేమకల, రామచంద్రం తదితరులు ఉన్నారు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు



**మునిపల్లి ఏప్రిల్ 15 (నవజ్యోతి ప్రతినిధి):**

మునిపల్లి మండలం కంకోల్ గ్రామ సర్పంచ్ మమత నాగేష్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి ఆనందంగా వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్సర్, మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం స్వామి, గ్రామ అధ్యక్షుడు రమేష్, యూత్ అధ్యక్షుడు భర్తపల్లి పెద్దరాజు, వీరన్న పటేల్, కలపల్లి నాగిశెట్టి, గ్రామస్తులు, యువకులు పాల్గొని సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా అదనపు కలెక్టర్ గా రాములు బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల (నవజ్యోతి ప్రతినిధి):**



మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి.రాములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జిల్లాలో రెవెన్యూ పరిపాలనను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published, Owned by MANNE LAXMAN Printed at Saketh Publications, 312, Trinetra Complex, Sangareddy, Telangana 502001 Published from SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001 P.H: 9908123780, Email:navajyothinews@gmail.com, RNI no. TGTEL/25/A2372, EDITOR: MANNE LAXMAN